# అంగన్వాడీలకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలి

## పిఎం శ్రీ పథకం రద్దు చేయాలి



**ప్రతి నెల రెగ్యులర్ వేతనాలు ఇవ్వాలి**

**అంగన్వాడి టీచర్, ఆయాలను పర్మినెంట్ చేయాలి.**

**అంగన్వాడి ఉద్యోగుల వేతనాల పెంపు కోసం**

**చలో హైదరాబాద్ చేపడతాం**

**సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జె మల్లికార్జున్**

**సంగారెడ్డి, మార్చి 18 ( సిరి న్యూస్ )**

సంగారెడ్డి కలెక్టర్ ఆఫీస్ ముందు అంగన్వాడీల 48 గంట ధర్నాలో భాగంగా రెండవ రోజు మంగళవారం సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జి మల్లికార్జున్ ధర్నాకు మద్దతు తెలపి మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్స్ ఆయాలు అనేక సంవత్సరాలుగా పనిచేస్తున్న నేటికీ కనీస వేతనం అందకపోవడం పాలకుల నిర్లక్ష్య వైఖరే కారణమన్నారు. ఐసిడిఎస్ బలోపేతం కోసం నిర్ణయాలు తీసుకోకుండా కేంద్ర ప్రభుత్వం ఐసిడిఎస్‌ను నిర్వహించడానికి పిఎం శ్రీ కొత్త పథకాలను తెస్తుందన్నారు. వేతనాలకు పెంపు సాధ్యం కాని మోడీకి ప్రైవేటు పరం చేసే ఆలోచన ఎక్కడిదని ప్రశ్నించారు. పిఎం శ్రీ పథకాన్ని రద్దు చేయాలన్నారు. ఐసిడిఎస్ కు బడ్జెట్లో నిధులు కేటాయించాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా 70 వేల మంది అంగన్వాడి ఉద్యోగులు పనిచేస్తున్న పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం 26 వేలకు పెంచాలని ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఇతర సమస్యలు పరిష్కరించాలని ఈ అసెంబ్లీ సమావేశంలోనే చర్చించి వేతనాల పెంపు కోసం నిర్ణయంతీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిచో అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న సందర్భంలోనే చలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహించవలసి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బి మల్లేశం, జీ సాయిలు, నాయకులు రాజయ్య, ప్రవీణ్, యాదగిరి, నాగేశ్వరరావు,, మైపాల్, విద్యాసాగర్, బాబురావు, రమేష్, అంగన్వాడి యూనియన్ నాయకులు శశికళ, మంగా, ఏసు మని, విజయలక్ష్మి, శోభ, ఇందిరా, శాతమ్మ, అంగన్వాడీ ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం టెంటు వద్దకే ఐసిడిఎస్ పిడికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. తన పరిధిలోని సమస్యలు పరిష్కరిస్తానని ఇతర సమస్యల కోసం ప్రభుత్వానికి నివేదిస్తానని హామీని ఇచ్చారు.

# ఉత్సాహంగా స్వపరిపాలన దినోత్సవం

**నారాయణఖేడ్ మార్చి 18 (సిరి న్యూస్)**



మండల ప్రాథమిక పాఠశాల అనంతసాగర్,లో మంగళవారం ఐదవ తరగతి విద్యార్థులకు,నాలుగవ తరగతి విద్యార్థులు వీడ్కోలు సమావేశం, స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించడమైనది ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారిగా మాహిన్, మండల విద్యాధికారిగా గోరి బి జిల్లా కలెక్టర్‌గా నిహారిక, ప్రధానోపాధ్యాయురాలుగా అక్షిత, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలుగా పావని, ఉపాధ్యాయులుగా హర్షిని, మల్లేశ్వరి, స్వాతి, లోకేష్ లు వ్యవహరించారు, వివిధ పాత్రలలో మంచి ప్రతిభ కనబరిచిన వారికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి శోభారాణి విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎక్కం పాండురంగారెడ్డి, కాశీనాథ్ యాదవ్, దుర్గం పండరి, గంగా మోహన్, విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా దుర్గాభవానిదేవికి పూజలు

**సంగారెడ్డి అర్బన్, మార్చి 18 ( సిరి న్యూస్)**



ఈశ్వరపురంలోశ్రీదుర్గా భవాని మహాక్షేత్రం 24వ వార్షికోత్సవ పూజ లు ఘనంగా నిర్వహించారు..సంగారెడ్డి మండలం మంగళవా రం 3వ రోజు సందర్భంగా శతచండీ మహా యాగం, వేద పారాయణం భక్తులచే నిరంతర అఖండభజన కార్యక్రమం నిర్వహించారు. అన్న ప్రసాద వితర చేశారు.బుధవారం సాయంత్రం అమ్మవారి కళ్యా ణం నిర్వహిస్తా మని 20వ తేదీన చివరిరోజు లక్ష దీపోత్సవం నిర్వ హిస్తామని ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఆఅమ్మవారి కృపా కటాక్షాలు పొందాలని ఆలయ కమిటింసభ్యులుఅన్నారు..పూజాకార్యక్రమాలలోఆలయ ధర్మాధికారి సలహామండలి, కార్యనిర్వా హక భక్తబృందం పాల్గొన్నారు.

# రోడ్డు పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

**– మాజీ జడ్పీటీసీ రాథోడ్ లక్ష్మి బాయి రవీందర్ నాయక్.**

**నారాయణఖేడ్ మార్చి 18 (సిరి న్యూస్):**



ఖేడ్‌నుండి మాసన్ పల్లి వయా ర్యాకల్ రోడ్ పనుల టెండర్ పూర్తి చేసి సంవత్సరం గడిచిపోతున్న పనులు నిర్లక్ష్యం చేస్తు నత్త నడకన పనులు కొనసాగిస్తున్నారని కాంట్రాక్టర్అధికారుల పనితీరుపై మాజీ జడ్పీటీసీ రాథోడ్ లక్ష్మి బాయి రవీందర్ నాయక్, బిఆర్ఎస్ వి నియోజకవర్గం అధ్యక్షులు అంజగౌడ్‌లు నారాయణఖేడ్ రెవిన్యూ డివిజన్ అధికారి అశోక చక్రవర్తినికలిసి వినతి పత్రంఅందజేశారు. రోడ్డు పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. పనులు సాగకపోవడంవల్ల నారాయణఖేడ్ నుండి ర్యాకల్,తుర్కపల్లి , సిర్గా పూర్, గ్రామాలకు రాకపోకులకు విద్యార్థులకు, వాహనదారులకు, తీవ్ర ఇబ్బంది కలుగుతోందన్నారు. కార్యక్రమంలో వారితో పాటు గంగాపూర్ సొసైటీ చైర్మన్ నర్సింహా రెడ్డి, బిఆర్ఎస్ మండల యువత అధ్యక్షులు మంచేందర్ ముదిరాజ్,కురుమ సంఘం ఉపాధ్యక్షులు మల్గొండ శంకర్ నాయక్ ,తదితరులు పాల్గొన్నారు.

# అగ్రవర్ణ పేద యువతకు రాజీవ్ యువ వికాస్ పథకం వర్తింప చేయాలి

**రెడ్డి ఐక్య వేదిక రాష్ట్ర కార్యదర్శి దొనూర్ పాండురంగా రెడ్డి**

**సదాశివపేట, మార్చి 18. (సిరి న్యూస్)**



నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న రాజీవ్ యువ వికాస్ పథకాన్ని అగ్రవర్ణ కులాల్లోని పేద యువతకు కూడా వర్తింపచేయాలని రెడ్డి సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర కార్యదర్శి దొనూరు పాండురంగ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. తెలం గాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ,బీసీ, మైనార్టీ నిరుద్యోగ యువత కోసం చేపట్టిన రాజీవ్ యువ వికాస్ పథకం లో భాగంగా 5 లక్షల మంది యువతకు రూ 6 వేల కోట్లతో చేపడుతున్నారు. అయితే ఈ రాజీవ్ యువ వికాస్ పథకాన్ని అగ్రవర్ణ కులాల్లోని పేద యువతకు అవకాశం కల్పించక పోవడంతో తీవ్రంగా అన్యాయానికి గురవుతున్నారు. కులాలతో సంబంధం లేకుండా పేదరికమే లక్ష్యంగా ఏర్పాటు చేయాల్సిన యువ వికాస పథకాన్ని కులం పేరుతో అగ్రవర్ణ పేదలను పక్కకు పెట్టడం ఇది తీవ్ర నిరాశకు గురి చేస్తుందని పాండురంగ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం లో రెడ్డి ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు పల్వట్ల విష్ణువర్ధన్ రెడ్డి రెడ్డి ఐక్యవేదిక రాష్ట్ర యువత ఉపాధ్యక్షుడు మనోజ్ రెడ్డి పట్టణ రెడ్డి పరివార్ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి ,సభ్యులు పాల్గొన్నారు.

# సిసి రోడ్డు పనులు ప్రారంభం

**సదాశివపేట, మార్చి 18 (సిరి న్యూస్)**



టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి సహకారంతో బొబ్బిలిగామ గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు 22 లక్షల 50 వేలతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను సిడిసి చైర్మన్ గడిల రామ్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ అధ్యక్షులు సిద్దన్న, గ్రామ మాజీ సర్పంచ్ గోపాల్, రమేష్ పంతులు,పాషా, మాజీ ఎంపీపీ మల్లమ్మ, మాజీ సర్పంచులు శ్రీనివాస్ రెడ్డి, ముగ్ధుమ్ పటేల్, పిఎసిఎస్ మాజీ చైర్మన్ ఆశి రెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ నాగులపల్లి ప్రభు, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నవీన్, చింటూ గౌడ్, బింబాదర్ చారి, పాషా,మార్కెట్ కమిటీ డైరెక్టర్ యూసుఫ్, భీమ్ సేనారెడ్డి తదితరులు పాల్గొన్నారు.